నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
18 అక్టోబర్ 2024

తెలంగాణ ప్రాంతీయం





## సహా చట్టం సామాన్యులకు ఒక వజ్రాయుధం

- సమాచార కమిషనర్లను నియమించాలి
- యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ స్వామిరెడ్డి

**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** సహా చట్టం సామాన్యులకు ఒక వజ్రా యుధం లాంటిదని, కనుక వెంటనే రాష్ట్రంలో సమాచార కమిషనర్లను నియమించాలనీ యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టిఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరి స్వామిరెడ్డి పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహా చట్టంను కాపాడవ లసిన బాధ్యత మీడియా, ప్రజా సంఘా లు, స్వచ్ఛంద సంస్థలు యువతపై ఉన్నదని యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టిఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ స్వామి రెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12 అమలులోకి వచ్చిందనీ, ఈ చట్టం ఏర్పడి 19 సంవ త్సరాలు ముగించుకొని 20 సంవత్సరా లలోకి అడుగు పెట్టిందన్నారు. ఈ చట్టం సామాన్యులకు ఒక వజ్రాయుధం అని, ఈ చట్టం ద్వారా అనేక అంశాల ను తెచ్చిన ఘనత సహా చట్టం కార్యక ర్తలదనీ గుర్తు చేశారు. అధికారులు చేసే పనులలో పారదర్శకత ఉండాల న్నారు. సమాచార హక్కు చట్టం ఒక మైలురాళ్లుగా పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఎలా వినియో గించుకుంటున్నారో, అలానే సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాల న్నారు. ఈ చట్టాన్ని చాలామంది అధికా రులు నిర్లక్ష్యం చేయడం కాలయాపన చేయడం జరుగుతుందనీ ఆరోపిం చారు. ప్రైవేటు సంస్థలు ప్రభుత్వం ద్వారా ప్రత్యక్షంగానో, ప్రైవేటు గాను రాయితీలు పొందుతున్నప్పుడు సమా చారం ఇవ్వవలసిందే అని సెక్షన్ 2(జె )చెబుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం 30 రోజులలో సమాధానం ఇవ్వవలసి ఉంటుందనీ, ఇవ్వని ఎడల 19(1) మొదటి అప్పీలు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అప్పటికి సరైన సమాచారం ఇవ్వకపోతే 19(3) సమాచార కమిషన్ కు అప్పీలు చేయాలనీ, అప్పుడు సమాచార కమిషన్ ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి విచారిస్తుందన్నారు. ఇరువాదనలు విన్న తర్వాత సమాచారం సరియైనది కానప్పుడు, సమాచార అధికారికి ఒక రోజుకు 250 రూపాయల నుండి 25 వేల వరకు జరిమానా విధిస్తుందనీ స్వామి రెడ్డి చెప్పారు. నిర్లక్ష్యానికి గాను ఆ అధికారికి, సర్వీస్ బుక్ లో రీమార్క్ కు ఆదేశాలిస్తుందన్నారు. 30 రోజులలో సమాధానం ఇవ్వని ఎడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, సమాచార అధికారులపై కేస్ కూడా వేయవచ్చునని, ఐపీసీ సెక్షన్ ప్రకారం, వారిపై 166, 167, 220, 420, 406, 407, 408 మొదలగు సెక్షన్ల ప్రకారం శిక్షకు అర్హుడు అవుతాడన్నారు. సమాచార కమిషనర్ పని చేయనప్పుడు అప్పీల్దార్లు కోర్టుకు వెళ్ళవచ్చునని, -మిగతా 2లో

## భయపెడుతున్న ఏడాకుల చెట్లు



- వాసనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం

**వెల్గటూర్,అక్టోబర్16(నినాదం న్యూస్):** ప్రకృతిలో మానవ ఉనికికి మొక్కలే ప్రాణాధారం.మధుర ఫలాలు,చక్కని పువ్వులు,చల్లని నీడ,ప్రాణ వాయువు,వర్షాలు.. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు మొక్కలతో మనకి సమకూరుతాయి. సాధారణంగా రోడ్డు పక్కన కనిపించే పచ్చని చెట్లు, సువాసనలు వెదజల్లే పూలు ఎవరికైనా ఆహ్లాదాన్నిస్తాయి. మనసును తేలిక పరుస్తాయి. కానీ వెల్గటూర్ మండల కేంద్రంలోని కోటిలింగాల కమాన్ రోడ్డు వెంబడి నాటిన చెట్ల వలన ప్రజలు వాటి పూలను చూడడానికి గాని, వాసన పీల్చడానికాని అస్సలు ఇష్టపడటం లేదు.ఏడాకుల పాల చెట్లు,డెవిల్ ట్రీ,సప్తవర్ని,దెయ్యం చెట్టు వంటి పేర్లతో వీటిని పిలుస్తారు.కమాన్ రోడ్డు గుండా వెళ్ళే ప్రజలకు కొత్త భయం పట్టుకుంది.ఈ చెట్ల నుండి వచ్చే గాలి స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.పచ్చదనం కోసం ప్రభుత్వం నాటిన చెట్లే ఇప్పుడు వారిని భయపెడుతోంది.గాలి పీల్చాలంటేనే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి.నీళ్ళు లేకపోయినా ఏపుగా,అత్యంత వేగంగా పెరిగే ఏడాకుల పాల చెట్లను గతంలో హరితాహరంలో భాగంగా కోటిలింగాల రోడ్డు,మండలంలో భారీ ఎత్తున నాటారు.ఏడాది పొడవునా కొమ్మలు,రెమ్మలతో ఈ చెట్లు కళకళలాడుతాయి.ఇప్పుడా మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. వీటి ఆకులను గిల్లితే పాలు కారుతాయి.అందుకే వీటిని ఏడాకుల పాల చెట్టు అంటారు.ఒక్కో గుచ్చానికి ఏడు ఆకులు ఉంటాయి.ఇప్పుడా మొక్కలు ఏపుగా పెరిగి పుష్పిస్తున్నాయి.అక్టోబర్ డిసెంబర్ మధ్య కాలంలో ఈ చెట్టు కొమ్మలకు ఉన్న పుష్పాలన్నీ ఒకేసారి పుష్పిస్తాయి.వీటి నుండి వెదజల్లే పుప్పొడి రేణువుల వల్ల ఒక రకమైన భరించలేని వాసన వస్తుంది. వీటి వల్ల మనుషుల్లో తీవ్రమైన వికారం,తలనొప్పి,ఊపిరితిత్తుల సమస్య,శ్వాస కోశ వ్యాధులు వచ్చే ప్రమాదముందని వృక్ష శాస్త్ర నిపుణులు అంటున్నారు.చలికాలంలో ఈ చెట్ల పరిసరాలకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.తర్వాత ప్రభుత్వం వీటిని నాటకూడదని నిషేధం విధించినప్పటికీ అంతకుముందు నాటిన చెట్లే ఏపుగా పెరిగి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.గతంలో స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని ఈ చెట్ల కొమ్మలు -మిగతా 2లో

## మినీ అంగన్వాడి టీచర్లకు సమాన వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధ



**చేవెళ్ల అక్టోబర్ 17 (నినాదం న్యూస్)-:** మినీ అంగన్వాడి టీచర్లకు మెయిన్ అంగన్వాడీ టీచర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని, పి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాదా అన్నారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేవెళ్ల సి డి పి ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధా మాట్లాడుతూ జనవరి నెలలో తెలంగాణ ప్రభుత్వం 4000 మంది మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ అంగన్వాడి టీచర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 4 విడుదల చేశారని జనవరి, ఫిబ్రవరి, మే, జూన్ నెలలలో మెయిన్ టీచర్లతో సమానంగా వేతనాలు చెల్లించారని మార్చి, ఏప్రిల్, జూలై,ఆగస్టు సెప్టెంబర్ నెలలో పాత పద్ధతిలోని వేతనాలు చెల్లించారని అన్నారు ఈ విషయాన్ని ఐసిడిఎస్ అధికారుల దృష్టికి, ఐసిడిఎస్ మంత్రి సీతక్క గారికి, యూనియన్ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చామని మినీ టీచర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు ఐసిడిఎస్ అధికారులను అడిగితే 4000 మంది మినీ టీచర్ల డేటా ఆర్థిక శాఖ ట్రెజరీ వద్ద అప్డేట్ కాలేదని చెప్పడం హాస్యాస్పదమని ప్రభుత్వ అధికారులు ఐసిడిఎస్ మంత్రి ప్రభుత్వమే మీ చేతుల్లో ఉందని దీనిని సాకుగా చూపి 4000 మంది మినీ -మిగతా 2లో

## క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( నినాదం న్యూస్):** క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సీఎం కప్ 20 24 టార్చ్ ను ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల వద్ద జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. ఒలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం సాధించేందుకు ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు .గ్రామాల నుండి ప్రపంచ స్థాయి విజేత కొరకు అనే నినాదంతో సీఎం కప్ 20 24 టార్చ్ రాష్ట్రమంతట పర్యటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ నంద కిషోర్, నోడల్ అధికారి మధు ,బోసు, ఎండి గౌస్, రామ చంద్రరావు ,అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, క్రీడాకారులు ,పీఈటీలు, ఉపాధ్యాయులు ,ఇతరులు పాల్గొన్నారు.

## భయపెడుతున్న ఏడాకుల చెట్టు

**మొదటి పేజీ తరువాయి....** తొలగించడంతో ఉపశమనం పొందారు.తిరిగి ఏడాది గడిచే సరికి చెట్ల కొమ్మలు మళ్ళీ పుష్పించడంతో మళ్ళీ యథాస్థితికి వచ్చింది.తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టకుండా శాశ్వతంగా వీటిని తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని సమీప ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఢిల్లీ,నోయిడాలో ప్రభుత్వం వీటిని పూర్తిగా కొట్టి వేయించారు.అత్యంత ప్రమాదకరమైన ఎడాకుల పాల చెట్లను ప్రూనింగ్ చేయడమో లేక కొట్టి వేయించడమో చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.ఈ చెట్ల కలపను ఉపయోగించి బ్లాక్ బోర్డులు,స్కూల్ పిల్లలు వాడే పలకలు,అగ్గి పుల్లల తయారీకి ఉపయోగిస్తారు.అయితే వీటిని జనావాసాల మధ్య కాకుండా అటవీ ప్రాంతంలో నాటి ఉండాల్సిందని పలువురు సూచించారు.

'వాసన భరించలేక పోతున్నాం': దాసరి లింగయ్య

కోటిలింగాల కమాన్ దగ్గర మద్యం దుకాణంలో నేను పనిచేస్తాను.మా ఎదురుగా రోడ్డు వెంబడి మొత్తం ఎడాకుల చెట్లే పెరిగి పూలు పూస్తున్నాయి.సాయంత్రం అయిందంటే చాలు అదో రకమైన ఘాటైన వాసన వస్తుంది.తీవ్రమైన తలనొప్పి వస్తుంది.ముక్కుకు రుమాలు కట్టుకుని పని చేసుకోవాల్సి వస్తుంది.

## సహా చట్టం
## సామాన్యులకు ఒక వజ్రాయుధం

**మొదటి పేజీ తరువాయి....** సమాచార హక్కు చట్టంపై, కొందరు అధికారులు దుష్ప్రచారం చేస్తూ, ఈ సమాచారం నీకెందుకని, నీవు ఎవరు అని, దీనిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ సమాచార హక్కు చట్టం గురించి పదవ తరగతి పాఠ్యాంశంలో ఉన్న గత ప్రభుత్వం తొలగించిందనీ. ఈ చట్టంపై గత ప్రభుత్వానికి, చిన్న చూపు ఉందనీ. సరియైన సమయంలో సమాచారం ఇవ్వకుండా, కాలయాపన చేసింద న్నారు. ఈ ప్రభుత్వం సమాచార కమిష నర్లను నియమించి, సమాచార హక్కు చట్టాన్ని పదో తరగతి పాఠశాలలో చేర్పించాలని, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ నియోజకవర్గ కన్వీనర్ రావుల రాజేశం, %ఖఫ్/తీఱ% ప్రచార కార్యదర్శి తులసి రమణమూర్తి, గూడూరి చైతన్యరెడ్డి, కంకణాల జనార్దన్ రెడ్డి, చందుపట్ల జనార్ధన్, బండ లక్ష్మారెడ్డి, బెల్లీ సతీష్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మోర్తాల సమ్మయ్య, పసుల స్వామి, ఇల్లందుల సమ్మయ్య, గరవేణి క్రిస్టమస్, సంద్యాల వెంకన్న, మొలుగూరి మొగిలయ్య, పోలేపాక విల్సన్ తదితరులు పాల్గొతదితరులు

## మినీ అంగన్వాడి టీచర్లకు
## సమాన వేతనాలు చెల్లించాలి

టీచర్ల పొట్ట కొట్టడం సరికాదన్నారు వెంటనే ఐసిడిఎస్ అధికారులు రాష్ట్ర మంత్రి సీతక్క గారు స్పందించి మినీ అంగన్వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్లోని నాలుగు మండలాల మినీ టీచర్లు పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం



**నూతనకల్ అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలో టిక్యతండ గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్ ఇటీవల పాము కాటుతో మృతి చెందాడు. అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గ్రామ ప్రజలు చందారూపంగా 45,500 వేల రూపాయలు జమ చేసి అతని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ సైదులు , మాజీ సర్పంచ్ నర్సింహ, మెకానిక్ సుధాకర్, శ్రీను, మహేష్ ,ఉద్యోగస్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 78 నోటిఫికేషన్ రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా



**చౌటుప్పల్, అక్టోబరు 17(నినా దం న్యూస్):** రామన్నపేట సబ్ కోర్టులో చౌటుప్పల్ జ్యూడిషర్ని కలుపుతూ వెలువడిన జీవో నెంబర్ 78 నోటిఫికేషన్ రద్దు చేయాలని, ఎక్కువ కేసులు ఉన్నా చౌటుప్పల్ జ్యూడీషియరీలో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ గత నాలుగు నెలల నుండి డిస్టిక్ కోర్టు నుండి మొదలుకొని హైకోర్టు చీఫ్ జస్టిస్ వరకు అందరికీ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చౌటుప్పల్ ,నారాయణపురం ,పోచంపల్లి మండలాలకి అన్యాయం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఎక్కువ కేసులు ఉన్నటువంటి చౌటుప్పల్ జ్యూడిషర్ని కాదని రామన్నపేటలో సబ్‌కోర్ట్ ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులు, ప్రజలు, న్యాయవాదులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని అన్నారు. ఈవిషయమై అధికారులు వెంటనే స్పందించి చౌటుప్పల్ జ్యూడిషర్ని రామన్నపేట సబ్‌కోర్ట్ నుండి తొలగించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్‌సోసియేషన్ సహాయ కార్యదర్శి జల్లా రమేష్, న్యాయవాదులు బాల్యం వెంకట చలపతి, పి.బిక్షమయ్య, గంగాదేవి రవీందర్, రాధాకృష్ణ, కానుగు వెంక టయ్య, ఆల్లి స్వాతి, పాల పరమేష్, జంగయ్య, ఎండి ఖయ్యూం పాష, రాఘవేంద్ర, మేడి సత్యనా రాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంతో మహిళలకు రక్షణ కరువు





**చౌటుప్పల్,అక్టోబరు17(నినాదం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహిళా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవ్వారి రామేశ్వరి ,బట్టుపల్లి అనురాధ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ రెండవ మహాసభ గురువారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో దొడ్ల అండాలు అధ్యక్షతన జరిగిన ఈమహాసభకు వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలపై దాడులు దౌర్జన్యాలు చిన్నపిల్లని చూడకుండా కామంతో అత్యాచారాలు హత్యలు దౌర్జన్యాలు జరుగుతున్నాయ న్నారు. రానున్న కాలంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలని చైతన్య పరుస్తూ పోరాటాలు నిర్వహి స్తామని అన్నారు.అదేవిధంగా ప్రభు త్వాలు నిత్యవసర వస్తువులపై ధరల మోపుతున్నారని అన్నారు. అనంతరం మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురా లుగా చింతకింది శారద ,కార్యదర్శిగా ఎండీ రేష్మ ,దొడ్ల అండాలు ,అర్షియా బేగం, కె.హేమలత ,భారతమ్మ, భాగ్యలక్ష్మీ ,చింతల రజిత ,లలితలను ఎన్నుకున్నారు.

# అక్రమంగా రైతు చెట్లను నరికి... బాటవేసి

**చౌటుప్పల్,అక్టోబరు17(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన రైతు తొర్పునూరి జంగయ్య భూమిపై బాట కొరకు వివాదం చేస్తూ చింతపల్లి కోటిరెడ్డి, శంకర్ రెడ్డి దాడి చేశారు. బుధవారం ఉదయం బావి వద్ద ఎవరూ లేని సమయంలో వచ్చి పొలంలోని చెట్లను నరికేసి దారి చేశాడు. ఈ భూ వివాదం 3 ఏళ్లుగా నడుస్తుంది. ఇప్పటికే దీనికి సంబంధించి ఎమ్మార్వో పంచనామా సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. కానీ ఇతర రైతులు ఒప్పుకోకపోవడంతో జంగయ్య ఎకరం భూమి కోల్పోవాల్సి వస్తుంది. ఈ వివాదానికి సంబంధించి కలెక్టర్,ఎమ్మార్వో, ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. ఇంతలోనే చింతపల్లి కోటిరెడ్డి, శంకర్ రెడ్డి అక్రమంగా దౌర్జన్యం చేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని, అతనితో ప్రాణభయం ఉందని జంగయ్య వాపోయాడు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి భూవివాదాన్ని పరిష్కరించి, తనను కాపాడాలని వేడుకుంటున్నాడు.

## సైన్స్ ప్రయోగం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుతాయి

**నూతనకల్ అక్టోబర్ 17(నినాదం న్యూస్):**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రపహడ్ లో గురువారం సువెన్ లైఫ్ సైన్సెస్ సహకారంతో అగస్త్య ఫౌండేషన్ వారి సైన్స్ ఆన్ వీల్స్ మొబైల్ సైన్స్ ల్యాబ్ 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు చింతరెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులకు సంచార సైన్స్ ప్రయోగశాల ప్రయోగాలు విద్యార్థులను శాస్త్రీయ వైఖరులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతాయని ప్రయోగాలు నిర్వహించడం ద్వారా స్వయం అభ్యసనం చెంది విద్యార్థులు బాగా నేర్చుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, ఇక్బాల్ భాను,సైదులు,ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఆర్పి వెంకటేశ్వర్లు, స్వరూప పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ నుంచి
## చౌటుప్పల్ హైవే వరకు సిసి రోడ్ నిర్మించాలి



**చౌటుప్పల్, అక్టోబరు17(నినాదం న్యూస్):**మోడల్ స్కూల్ నుంచి చౌటు ప్పల్ హైవే వరకు సిసి రోడ్ నిర్మించా లని ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో గురువారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక గ్రామాల నుంచి విద్యార్థులు విద్యను అభ్యసించే తరుణంలో ఆటోల్లో ,బైకుల్లో రావడం జరుగుతుందని , మట్టి రోడ్లలో గుంతలు ఉండడంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిసి రోడ్ నిర్మిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగిందిదని, హామీ ఇచ్చి 10 నెలలు గడుస్తున్నా పూర్తి కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రకాష్ మండల కమిటీ సభ్యులు జోగు విక్రమ్, చింతల మణికంఠ ,రాము, మనీ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న కిసాన్ పరివార్ సంస్థ





**- ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం**

**- విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని ఎదురుకోవడానికి స్కిల్ డెవలప్మెంట్ ఎంతో అవసరం**

**- ఏకలవ్య గురుకులంలో నీటి సమస్యను తీర్చడానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం**

**- కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్**

**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 17(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలను అందజేస్తామని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు. మహబూబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్ లను అడిగిన వెంటనే అందజేశారు.కిసాన్ పరివార్ సంస్థ అధినేత యువ దళపతి ప్రజా నాయకుడు భూపాల్ నాయక్ ఆధ్వర్యంలో సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ ప్రభుత్వ పాఠశాలను అధ్యాపకులతో కలిసి సందర్శించి పాఠశాల బలోపేతానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంవత్సర కాలంలో విడతల వారీగా అందించి సహకరిస్తామన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని,దేశాన్ని నిర్మించే విద్యార్థులకు తరగతిలో సకల సౌకర్యాలు ఉండాలన్నారు. భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి స్కిల్స్ డెవలప్మెంట్ ఎంతో అవసరమని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అవసరమైతే హైదరాబాద్ నుండి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ కు అయ్యే ఖర్చును కూడా భరిస్తుందన్నారు. విద్యార్థులు ఏ కష్టం వచ్చినా కిసాన్ పరివార్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని గుర్తు చేశారు.

**ఏకలవ్య గురుకులానికి 2 లక్షల ఆర్థిక సహాయం**

సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల విద్యార్థులు గత రెండు సంవత్సరాల నుండి నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న 600 మంది విద్యార్థులకు నీటి సమస్యను తీర్చడానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. శాశ్వత పరిష్కారం చూపించిన కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ కు ఉపాధ్యాయులు సాల్వతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

మహబూబాద్ జిల్లా సీరోల్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ పాల్గొని విగ్రహ ప్రతిష్టాపనకు 50 వేల ఆర్థిక సహాయం చేశారు.భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి ఏర్పాటు కోసం బోరు కూడా ఏపిస్తానని హామీ ఇచ్చారు.పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు డివైగిరి,రంగన్న గౌడ్,మండల ఇంచార్జ్ లు విష్ణు నాయక్,ఏడెల్లి వెంకన్న,వెంకటేశ్వర్లు,గణేష్,రామ్మూర్తి, శివవర్మ,రవి,హరిబాబు,వెంకటరమణ, యుగంధర్,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

**అధైర్య పడవద్దు అండగా ఉంటా**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన అజ్మీర సక్రం విలేకర్ కు కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ పరామర్శించి పదివేల రూపాయల చెక్కును అందజేశారు.మెరుగైన వైద్యం కోసం సహకరిస్తానని అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## డిజిటల్ క్రాప్ బుకింగ్ పథకంకు

# వెయ్యి ఎకరాలకు ఒక అసిస్టెంట్‌ను నియమించండి

**-స్పీకర్‌కు తమ సమస్యలు విన్నపించుకున్న జిల్లా ఏఇఓ**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** వ్యవసాయ విస్తరణ అధికారుల వికారాబాద్ జిల్లా జేఏసీ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, డిజిటల్ క్రాప్ బుకింగ్ పథకం నిర్వహించడానికి నూతనంగా గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ ని ప్రతి 1000 ఎకరాలకు ఒకరిని నియమించాలని కోరారు, స్పీకర్ వారి వినతికి స్పందించి ఉద్యోగులకు కలుగుతున్న ఇబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులను డిజిటల్ క్రాప్ సర్వీస్ చేయనందుకు తొలగించడం కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని విన్నవించడం జరిగింది, తొలగించకుండా నేను అధికారులతో మాట్లాడతానని స్పీకర్ చెప్పడం జరిగింది, దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో ఏ విధంగా అయితే డిజిటల్ క్రాఫ్ట్ సర్వే జరుగుతుందో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా నిర్వహించాలని కోరడం జరిగింది. పక్క రాష్ట్రాలలో ఏజెన్సీ ద్వారా డిజిటల్ క్రాఫ్ట్ సర్వే నిర్వహించి కొంతమంది యువతకు ఉపాధి కల్పించింది, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తే కొంతమంది యువతకు ఉపాధి కలుగుతుందని స్పీకర్ కు తెలియజేశారు, ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ అధ్యక్షులు ఐసాక్ హెరాల్డ్, కో కన్వీనర్ కావ్య, కో కన్వీనర్ సౌమ్య, కో కన్వీనర్ రాజ్ కుమార్, పబ్లిసిటీ సెక్రెటరీ సందీప్ కుమార్, అన్ని మండలాల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 650 కోట్ల రూపా యల ఫీజు రీయింబర్స్మెంట్ను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ ,పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరీ సైదారావు, తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలో అధ్యాపకులతో కలిసి శాంతియుత బైకు నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిపిడిపి ఎంఏ కళాశాల ల బందు నాలుగో రోజుకు చేరిన ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తున్నదని వాపోయా రు. కనీసం అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నా రు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వస్తే ప్రైవేట్ కళాశాల అధ్యాపకులను ఆదుకుంటా మని మాట ఇచ్చి నేడు అందుకు భిన్నంగా ప్రవర్తించడం సరికాదని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. డి అనిల్ కుమార్ ,తన్నీరు ఉపేందర్, త్యాగరా జు, నరేందర్ ,పిన్నం రవి పాల్గొన్నారు.

## గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్):** ఆధ్యాత్మిక గురువు, పరమ పూజ డాక్టర్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులను గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అందుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన స్వామీజీని రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సచ్చిదానంద స్వామి నుంచి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, దత్తుని కృపతో ప్రపంచవ్యాప్తంగా హిందూ సంప్రదాయ విలువలను కాపాడేందుకు స్వచ్ఛిదానంద స్వామి ప్రత్యేకంగా కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ధర్మాన్ని కాపాడేందుకు స్వామీజీ నిత్యము ఉపదేశాలిస్తూ ముందుకు వెళ్లడం మనం పూర్వ జన్మలో చేసుకున్న సుకృతమని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలు, ఆనందోత్సవాలతో విలసిల్లాలని స్వామీజీ ప్రవచనలు అందించడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందించారని తెలిపారు. అదేవిధంగా ప్రజలంతా సన్మార్గంతో పాటు ఆధ్యాత్మిక చింతనతో పయనించాలని స్వామీజీ ప్రవచనాలు అందిస్తున్నారని చెప్పారు. స్వామి వారు ఆశీస్సులు అందించిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకోవడం ఎంతో అనుభూతిని కలిగించిందని తెలిపారు. స్వామి వారి ఆధ్యాత్మిక ప్రవచనలు మానవాళికి అనుసరణీయమని, వారు సూచించిన మార్గంలో పయనించడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## బండ మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్):**
మానకొండూర్ నియో జకవర్గం గంగిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ మల్లారెడ్డి , ఆర్ఎమ్ పి డా మల్క సతీష్ తండ్రి మల్క నారాయణ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ పరామర్శలో వీరితో పాటు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు రెడ్డి సంపత్ రెడ్డి, కల్వల స్వామి, గ్రామశాఖ అధ్యక్షులు ఇడుమాళ్ళ సంపత్, సొసైటీ చైర్మన్ పారిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూమా అనీల్, కనుకం ఓదెలు ఇతర నాయకులు ఉన్నారు.

## ఓ ఆర్ సి.ఉన్నవారికి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**చింతపల్లి, అక్టోబర్ 17 నినాదం న్యూస్):**
మండలంలోని వింజమూరు గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 24 లో ఎస్సీ లకు ప్రభుత్వం ఇనాముగా ఇచ్చిన ఓ ఆర్ సి. పట్టాలను అనుసరించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సర్వే నెంబర్ లో ఉన్న రైతులు గురువారం తాసిల్దార్ రమాకాంత్ కు దరఖాస్తు చేసుకున్నారు. రికార్డులు పరిశీలించి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు.ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి విజయకుమార్, ఆరెకంటి వెంకటయ్య, ఆరెకంటి రాములు, అరెకంటి యాదయ్య ఆరెకంటి అంజి, ఆరెకంటి ముత్తయ్య, ఏర్పుల రాజు, ఆరెకంటి రాములు,, ఆరెకంటి భాగ్యమ్మ , ఆరెకంటి నరసింహ,యుగంధర్, ఆరెకంటి కృష్ణ, పాల్గొన్నారు.

# కోదాడను అగ్రగామిగా తీర్చిదిద్దడమే ఉత్తమ్ దంపతుల లక్ష్యం

**-తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకట్ నారాయణ**



**కోదాడ, అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఉత్తం దంపతులు శ్రీకారం చుట్టారని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నూతన రహదారుల నిర్మాణానికి మరమ్మత్తులకు కోట్ల రూపాయల నిధులు కేటాయించినందుకు అభినందిస్తూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కోదాడ ధ్వంసం అయిందని అవినీతి కబ్జాలతో ప్రజలను పీడిచుకుని తిన్నారని తెలిపారు. అభివృద్ధి చేయకుండా అడ్డగోలుగా అక్రమంగా సంపాదించాలని గత టీఆర్ఎస్ నేతలను దుయ్యబట్టారు. పద్మావతి రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి కోదాడ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ అభివృద్ధి ఆగలేదని వారు గుర్తు చేశారు. రాజకీయాలకు తావు లేకుండా విమర్శలకు పోకుండా వారు తమ అభివృద్ధి పనితోటే సమాధానం చెబుతున్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ తమ మనుగడ కోసమే లేనిపోని ఆరోపణలను చేస్తున్నారని అభివృద్ధి పై చర్చకు వచ్చే దమ్ము వారికి లేదని విమర్శించారు. మాటలతో కాదు పనితోటే సమాధానం చెప్పే నైజం ఉత్తం దంపతులదని , వీరు ఇరువురు ప్రజాక్షేత్రంలో ఉండడం మనకు ప్రాతినిధ్యం వహించడం నిజంగా నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వారి సారథంలో కోదాడ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

# అభివృద్ధిని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకుల పై దాడులు





**-అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు**
**-బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**
**-మాజీ కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం**

**కోదాడ(అనంతగిరి), అక్టోబర్ 17(నినాదం న్యూస్):** అభివృద్ధిని ప్రశ్నిస్తే కావాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఇది సమంజసం కాదని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గ్రామంలో జరిగిన గొడవలో భాగంగా అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన వడిగా శ్రీరాంను కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ నాయకుల పై దాడులు జరుగుతున్న పోలీస్ అధికారులు కుడా ఏమిపట్టనట్టుగా అధికార పార్టీ నాయకుల కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అక్కడ జరిగే పరిస్థితులు పరిశీలించకుండానే దాడి జరిగిన వ్యక్తిపై అక్రమంగా కేసులు పెట్టి అధికార పార్టీ నాయకులను వదిలేసి కేసులు లేకుండా చోద్యం చేస్తున్న పోలీస్ వ్యవస్థపై మండిపడ్డారు. ప్రభుత్వాలు పనిచేయకపోతే దాని గురించి అడిగే హక్కు ప్రతిపక్ష పార్టీగా తమపై ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇచ్చిన పథకాల మీద ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టకుండా చోద్యం చేస్తు కాలయాపన చేస్తున్న ప్రభుత్వం పై ప్రతిపక్షాలు నిలదీస్తుంటే డైవర్షన్ రాజకీయాలు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వరద బాధితులకు నష్టపరిహారం అందనీయకుండా,నష్టం జరగని వారికి లబ్ధిచేకూరెలా చేసారని, ప్రతిపక్షాల మీద దాడులకు దిగి,అక్రమ కేసులు పెడుతున్నారు అని తెలిపారు. దరిద్రపు రాజకీయాలు చెస్తే చూస్తూ ఊరుకోము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, ఐతానబోయిన వెంకటేశ్వర్లు,కల్వకుంట్ల బిక్షం,మాజీ ఎంపీటీసీ మట్టపల్లి సైదులు,మోజేష్, వెంకటప్పయ్య, రామినేని పూర్ణచందరరావు,బెల్లంకొండ ఏడుకొండలు,శివ, నల్ల రామిరెడ్డి,నల్ల సైదిరెడ్డి,దాసి వెంకన్న,మాజీ సర్పంచులు గడ్డయ్య,వై వెంకన్న మరియు చనుపల్లి గ్రామశాఖ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనాలలో పండ్ల మొక్కలు నాటాలి

**కోదాడ (మునగాల) ,అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలలోని ప్రకృతి వనాలలో పండ్ల మొక్కలు నాటాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా గురువారం నాడు మునగాలలో ఎంపీడీవో పండిట్ దీన దయాల్ కి వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చెరువు కట్టల వెంబడి ప్రకృతి వనాలను గ్రామీణ ప్రాంతాల రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను నాటడం వలన అలాగే



పండ్ల మొక్కలు అంతరించిపోవడం వలన వన్య జీవరాసులైన కోతులు గ్రామాలలోని ఇళ్లల్లోకి వస్తున్నాయ వాటిని ప్రజలు తరిమికొట్టడం వలన రోడ్డుమీదికి వెళ్ళగానే యాక్సిడెంట్లలో అనేక కోతులు మృత్యువాత పడ్డాయని దీనికి కారణం మానవులే అని చెరువు కట్టల వెంబడి ప్రకృతి వనాలలో రోడ్ల వెంబడి పండ్ల మొక్కలు లేకపోవడం వలన పక్షి జాతులైన పావురాలు రామచిలుకలు గ్రద్దలు కొంగలు కాకులు గింజలు లేకపోవడం వలన అంతరించిపోతున్నా యని సృష్టిలో పక్షిరాసులను జీవరా సులను కాపాడు కోవడం మన ధర్మమని ఇప్పటికైనా ప్రజలు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోని చెరువు కట్టల వెంబడి ప్రకృతి వనాలలో గ్రామీణ వాతావరణం లో గిన్నె పనులు అల్ల నేరేడు చెట్లు సీతాఫలాలు జామలు ఈత వనాలు మేడి పండ్లు తెలం కాయలు తదితర పండ్లు అందుబాటులో లేకపోవడం వలన ఈ జీవరాశులు అంతరించిపోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పళ్ళ మొక్కలను విరివిగా నాటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రకృతి వనాలలో. గ్రామీణ యువత ఆధ్వర్యంలో పిచ్చి చెట్లను పీకేసి పళ్ళముక్కల నాటుతామని హెచ్చరించారు గ్రామీణ ప్రాంతాలలో పండ్ల మొక్కలను అందుబాటులోకి తేవాలని ఎంపీడీఓకి వినతి పత్రం అందజేశారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

**-మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ ,అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేందుకు కృషిచేసిన గ్రామస్థాయి కార్యకర్త నుండి మండల స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరికి పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కోదాడ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు నిజమైన అర్హులకు ఇండ్లు అందే విధంగా పనిచేస్తాయని నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. గ్రామాలలోని గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలను నాయకులను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**చింతపల్లి ,అక్టోబర్ 17 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా నాంపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఇందిర ఆలయానికి వచ్చిన భక్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి మాసంలో మొదటి గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు సిద్ధం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తడకమల్ల శ్రీనివాస్, కృష్ణ ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరిగా పోరాడి గెలిచిన సాయిబాబా



**చింతపల్లి, అక్టోబర్ 17(నినాదం న్యూస్)** అమ్మానాన్నలు చిన్నప్పుడే దూరమైన గాని తన జీవితంలో ఒంటరిగా పోరాడి ఒక వ్యక్తి ఉన్నత విద్యను అభ్యసించి, గోల్డ్ మెడల్ సాధించిన సంఘటన మండలంలోని వింజమూరు గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన స్వర్గీయ ఆరెకంటి మైసయ్య , ముత్తమ్మ దంపతులకు కూతురు మంజుల ,కుమారుడు ఆరెకంటి సాయిబాబా లు ఉన్నారు. కూతురు మంజుల కు వివాహం జరిపించారు. చిన్న తనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తూ బంధువుల అభిమానంతో మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్లో ఉంటూ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 10వ తరగతి, డాక్టర్ అలుక జహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అనంతరం పై చదువుల కోసం హైదరాబాదులో ఉన్న సిటీ డిగ్రీ కళాశాలలో సీటు సంపాదించి, ఎస్సీ హాస్టల్లో ఉంటూ ఎంతో కష్టపడి చదివి,నేడు ప్రభుత్వ సిటీ డిగ్రీ కళాశాలలో 2020,2021 బ్యాచ్ లో తెలుగు డిపార్ట్మెంట్లో గోల్డ్ మెడల్ సాధించిన సాయిబాబాను గ్రామ ప్రజలు అభినందించారు.

# హమాలీల కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయండి

**ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పిలుపు**



**చేవెళ్ల అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** ఈనెల 20న జరిగే రంగారెడ్డి జిల్లా హమాలి సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో విజయం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి మార్కెట్ యార్డులో హమాలీలతో సమావేశము ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై హమాలీలతో మాట్లాడడం జరిగింది ఈనెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు రాజేంద్రనగర్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్లో రంగారెడ్డి జిల్లా హమాలీ సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశము ఉంటుందని ఈ సమావేశానికి రాష్ట్ర ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా నిర్మాణ బాధ్యులు బి చంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరు అవుతు న్నారని ఈ సమావేశానికి హమాలి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు మంచినీటి సౌకర్యము, మరుగుదొడ్లు కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని హమాలీ కార్మికులకు తక్షణమే మౌలిక సదుపాయాలు ఈఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు దప్పు శివయ్య మండల అధ్యక్షుడు శివ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి హమాలీ కార్మికులు మహేందర్ శివకుమార్ లక్ష్మయ్య నరసింహ రామచంద్రయ్య శ్రీనివాస్ శ్రీను అనిల్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వెల్గటూర్,అక్టోబర్17(నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండలంలో పలు అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్న పలువురు లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలేందర్ రెడ్డి ఆద్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలకు 106 మంది లబ్ది దారులకు 27, 46,000/- రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,పది నెలల కాలంలోనే ప్రజా సంక్షేమం కోసం ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మెరుగు మురళి గౌడ్,బొప్పు తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రవి,గోపతి నరేష్,వేల్పుల రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ సూర్యాపేట స్టోర్ అవుట్ డోర్‌కు బదిలీ.



**కోదాడ , అక్టోబర్ 17(నినాదం న్యూస్)** : కోదాడ పట్టణంలో పట్టణ విద్యుత్ ఏఈ గా పనిచేస్తున్న మల్లెల శ్రీనివాస్ గురువారం సూర్యాపేట జిల్లా స్టోర్ అవుట్ డోర్ కు బదిలీ అయ్యారు. సూర్యాపేట జిల్లా స్టోర్ అవుట్ డోర్ స్టేషన్ విద్యుత్ ఏఈ గా త్వరలోనే ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. మూడేళ్ల పాటు పట్టణంలో విద్యుత్ ఏఈ గా సేవలు అందించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో కోదాడ పట్టణంలో విద్యుత్ శాఖలో ఎన్నో మార్పులు వచ్చాయని, ప్రతి కాలనీలో విద్యుత్ నియంత్రికలు, లైన్ల ఏర్పాటులో ఆయన కృషి మరువలేని పట్టణ ప్రజా ప్రతినిధులు, స్థానికులు ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కోదాడ పట్టణంలో వచ్చిన వరదలకు విద్యుత్ సబ్స్టేషన్ మునిగిపోయి విద్యుత్ కు అంతరాయం కలిగినా, యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు అని ఈ సందర్భంగా కోదాడ పట్టణవాసులు ఆయనను సన్మానించారు.

## అక్రమ మద్యం పట్టివేత

**చౌటుప్పల్,అక్టోబరు 17(నినాదంన్యూస్):** అక్రమంగా మద్యం తరలిస్తున్న మద్యం పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. తనిఖీలో భాగంగా చిన్నకొండూరులో చిరుగుల్ల బుచ్చయ్య వద్ద మద్యం బాటిళ్లు పట్టుకున్నారు. కేఎఫ్‌సీ10బీర్లు, రాయల్ స్టేజ్-1/2బాటిల్ ,ఆఫీసర్ చాయిస్- 1/2 బాటిల్ స్వాదీనం చేసుకున్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను

## జయప్రదం చేయండి

**పోస్టర్ విడుదల చేసిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రయ్య**



**కొడంగల్ నినాదం:** ఈనెల 19,20తేదీలలో తాండూరులో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య అన్నారు. గురువారం రోజు దుద్యాల మండల కేంద్రంలో పోస్టర్ విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులపట్ల, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సమస్యలు సాధన కోసం జరుగుతున్న నిరంతర పోరాటం లో భాగంగా తాండూ రులో నిర్వహించే సభలో కార్యాచరణ రూపొందించనున్నట్లు, ముఖఅతిథిగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారనీ, జిల్లా లోని, రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కె.మల్లయ్య, సాయిలు, పెంటప్ప, విజయ్ కుమార్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మోర్చా అధ్యక్షునిగా యుగేందర్ నాయక్




**చింతపల్లి ,అక్టోబర్ 17 ( నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ మండల గిరిజన మోర్చా అధ్యక్షునిగా రమావత్ యుగంధర్ నాయక్ ను నియమిస్తూ ఆ పార్టీ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల పార్టీ అధ్యక్షుడు శివల రమేష్ నియామక పత్రాన్ని యుగంధర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ , మండల ఉపాధ్యక్షులు కుందేళ్ళ చెన్నకేశవ, బి జె వై ఎం.మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్,పున్న భీమేశ్, రామావత్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఎంపీడీవోగా కే.మారయ్య బాధ్యతలు స్వీకరణ



**తుంగతుర్తి,అక్టోబర్17(నినాదం న్యూస్):** నాగారం మండలం ఇన్చార్జ్ ఎంపీడీవోగా కే.మారయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవో గా పనిచేసిన దారా శ్రీనివాస్ బదిలీపై మునగాలకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో కె.మారయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్)** అల్వాల్ డివిజన్ సమస్యల పరిష్కారంతోపాటుగా కాలనీలు అభివృద్ధి సంబంధించి విధానపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆనందరావు నగర్ కాలనీ లో చిన్న రాయుడు చెరువు లోని గుర్రపు డెక్క తొలగించి చెరువు ప్రక్కనే వేయడంతో గుట్టలు గుట్టలుగా పేరుకపోవడంతో కాలనీవాసులకు దోమలకు నిలయముగా మారి డెంగ్యూ వ్యాధి ప్రబలే అవకాశం ఉన్నందున సత్వరమే తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, కాలనీ ప్రెసిడెంట్ హరిబాబు, శ్రీనివాస్, లారెన్స్ స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్ , యాదగిరి గౌడ్ ,శ రణ్ గిరి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూతురు వివాహానికి కార్పొరేటర్‌కు ఆహ్వానం



**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డిని తన కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆహ్వానం అందజేశారు.

## అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయం




**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్)** వరద సమస్య పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ జ్యోతి నగర్ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని జ్యోతి నగర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా నోచుకో నీ పనులు ఎప్పుడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని జ్యోతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం వర్షం వ్యక్తం చేశారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్. మల్లేశం.**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ వీద్యపథకం క్రింద జిల్లాలో అర్హులైన B Tech పూర్తిచేసిన ఎస్సీ అభ్యర్థులు మాస్టర్స్ చదువుట కొరకు ప్రభుత్వము సూచించిన దేశాలలో యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని , న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా దేశాలలో విదేశీ విద్యనభ్యసించాలనుకునే ఆసక్తిగల మరియు అర్హులైన వారికీ ఉపకారవేతనము రూ 20.00 లక్షలు మంజూరుచేయడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి. యన్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తేదీ 29 వరకు గడువు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పేర్కొన్నారు. మరియు అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన ధృవీకరణ పత్రములతో e pass నందు దరఖాస్తు చేసుకోవలెను.